ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, 24 ఆగష్టు, 2000

– వాల్యూం –V నంబరు –5

శకసంవత్సరము – 1922, భాద్ర – 2

THURSDAY, THE 24th AUGUST, 2000
-- VOL --V, NO. -5
2 - BHADRA, 1922 - S.E.

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( మూడవ సమావేశము : పదకొండవ రోజు )

గురువారము, 24 ఆగస్టు, 2000

సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయ సూచిక

1. ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు

భారీ వర్షాలు, వరదల వల్ల రాష్ట్రంలో సంభవించిన నష్టాల గురించి

2. సంతాప ప్రతిపాదన

భారీ వర్షాలు, వరదల వల్ల రాష్ట్రంలో మరణించిన వారి మృతిపట్ల

3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు వ్రాతపూర్వక సమాధానములు

4. సభాసమక్షంలో ఉంచిన పత్రముల

5. 2000 – 2001 సంవత్సరమునకు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

6. ప్రకటన

కార్యక్రమ సలహా సమితి నిర్ణయం గురించి

శ్రీ జి. రామకృష్ణారెడ్డి(పెదపల్లి): మేడమ్ స్పీకర్, భారీవర్షాలవల్ల అసెంబ్లీ ఆవరణలో, కారిడార్లలో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది.

మేడమ్ స్పీకర్: కూర్చోండి.

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు

భారీవర్షాలు, వరదల వల్ల రాష్ట్రంలో సంభవించిన నష్టం గురించి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రాష్ట్రంలో యెడతెరిపి లేకుండా పడుతున్న వర్షాలపై నిన్న ఈవెనింగ్ కూడా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాను. ఇచ్చిన తరువాత నేను 7.00 గంటలనుండి 9.30 వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాను. జిల్లా కలెక్టర్లు, జిల్లా యంత్రాంగం అంతా వీడియో కాన్ఫరెన్స్‌లో పార్టిసిపేట్ చేశారు. డిప్రెషన్ ఈ ఉదయం క్రాస్ అవుతుందని అనుకున్నాము, అయితే నిన్న రాత్రి 7.30 మరియు 8.00 గంటల మధ్య ప్రాంతాన ఈ డిప్రెషన్ క్రాస్ అయినది. దాని ప్రభావంవల్ల రాష్ట్రంలో వర్షాలు విపరీతంగా పడ్డాయి. ఫోర్‌కాస్ట్ ప్రకారం 36 గంటల్లో భారీవర్షాలు వస్తాయని, ఆవిధంగా సుమారు 12 గంటలు భారీవర్షాలు పడతాయని చెప్పారు. ఈస్ట్‌గోదావరి, వెస్ట్‌గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, తెలంగాణాలలో 45, 50 కిలోమీటర్ల వేగంతో గాలులు కూడా ఉంటాయని నిన్న చెప్పారు. గత రెండు రోజులనుండి రాత్రివరకు వర్షపాతాన్ని ఒక్కసారి పరిశీలిస్తే ప్రకాశంలో 120 మిల్లీమీటర్లు, గుంటూరులో 145 మిల్లీమీటర్లు, కర్నూలులో 125 మిల్లీమీటర్లు, నెల్లూరులో 111 మిల్లీమీటర్లు, కృష్ణాలో 84 మిల్లీమీటర్లు, కడపలో 80 మిల్లీమీటర్లు, హైదరాబాదులో 74 మిల్లీమీటర్లు, నల్గొండలో 73 మిల్లీమీటర్లు నమోదైనది. ఇన్ని జిల్లాల్లో విపరీతంగా వర్షంపడింది.

చనిపోయినవారి సంఖ్య పేపర్లలో కొంచెం ఎక్కువగా వచ్చింది. నావద్ద ఉన్న లెక్కల ప్రకారం 67 మంది చనిపోయినట్లు కన్‌ఫర్మ్ అయ్యారు, 5 మంది మిస్ అయ్యారు, 15 మంది విషయంలో ఇంకా ఎటువంటి కన్ఫర్మేషన్ రాలేదు. ఓవైసీగారూ, ఎప్పటికప్పుడు డేటా మారుతుంది. క్రొత్తగా కలెక్ట్‌చేసిన ఇన్ఫర్మేషన్ అయిదు నిమిషాల్లో తెస్తున్నారు. మార్నింగ్ మేమందరం కూర్చుని ఈ ఇన్ఫర్మేషన్ కలెక్టర్స్‌నుండి తెప్పించుకున్నాము, కొంతవరకు డేటా వచ్చింది. ఇంతేకాకుండా 2,700 ఇళ్లు అనగా దగ్గరదగ్గర 3,000 ఇళ్లు డామేజ్ అయ్యాయి. ఇప్పటివరకు 17,000 మందిని ఎవాక్యుయేట్ చేశారు. టీమ్స్ అన్నీ కాన్‌స్టిట్యూట్‌చేసి ముందు జాగ్రత్తచర్యగా పెట్టాము. 68,000 హెక్టార్ల భూమి ముంపుకు గురైనది. 132 కేటిల్స్ దెబ్బతిన్నాయి, 412 చోట్ల రోడ్లకు బ్రీచెస్ ఏర్పడ్డాయి. ఈవిధంగా రాష్ట్రం మొత్తం కూడా బాగా డామేజ్ అయినది. పంచాయితీరాజ్, ఇరిగేషన్ ట్యాంక్స్ మొత్తం 500 వరకు తెగిపోయాయి.

పవర్ విషయంలో చూస్తే దగ్గరదగ్గర 100 విలేజస్‌కు కరెంట్ కట్ అయిపోయినది. కర్నూలులో 20, గుంటూరులో 15, ప్రకాశంలో 20, రంగారెడ్డిలో 25, మెదక్‌లో 12 గ్రామాలలో ఈ సమస్య వచ్చింది. ఈరోజు 3 సబ్‌స్టేషన్లు స్విచ్ ఆఫ్ చేశారు. 33 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్స్ 26, 11 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్స్ 69, అదేవిధంగా 33 కె.వి. లైన్స్ 18, 11 కె.వి. లైన్స్ 58, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ 82 ఎఫెక్ట్ అయ్యాయి. 6 టౌన్స్‌లో పవర్ సప్లై దెబ్బతినింది. 65 హేబిటేషన్స్‌లో డ్రింకింగ్ వాటర్ సమస్య వచ్చింది. కర్నూలులో 56, మెదక్‌లో 6, గుంటూరులో 2, ఈవిధంగా ఒక 65 విలేజస్‌లో ఈ సమస్య వచ్చింది.

చాగలమర్రిలో బస్సుపైన 55 మంది వరదల్లో చిక్కుకుపోగా ఎయిర్‌ఫోర్స్ సహాయం తీసుకుని వారిని సురక్షితంగా అక్కడనుండి తీసుకెళ్లి కడపలో దింపటం జరిగింది. ఇక్రిశాట్‌వద్ద అయిదుగురు మహిళలు ఇరుక్కుపోతే వారిని రక్షించటం కోసం అక్కడకు ట్రాక్టర్ వెళ్లింది. ట్రాక్టర్‌లో తీసుకువచ్చేప్పుడు అయిదుగురు మహిళలు కొట్టుకుపోగా వారిలో ఇద్దరు మహిళలు మాత్రం సేవ్ అయ్యారు, అక్కడ ఎత్తు ప్రాంతం ఉంటే వారు అక్కడ ఉన్నారు. వారి రెస్క్యూకి ఏమేమి చేయాలో అవి చేస్తున్నాము. విజయవాడలోగల ప్రకాశం బ్యారేజీనుండి ఎక్కువ నీరు రిలీజ్ చేసినందున వాటర్ ఉధృతంగా వెళుతోంది, ఇవన్నీ వాచ్‌చేస్తున్నాము. పెన్నా రివర్‌లో ఉధృతంగా వాటర్ రావటం వల్ల సోమశిల క్రింది ప్రాంతం అంతా వాచ్‌చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటికే వారందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. వరంగల్‌లో రాత్రి అంతా వర్షం పడుతూనే ఉంది. టెలిఫోన్ జీప్ ఒకటి మహబూబాబాద్ పోతుంటే నెల్లికోడూరువద్ద అందులో ఉన్న ఒకరు కొట్టుకుపోవటం జరిగింది. ఇమ్మీడియెట్‌గా పోలీసులువెళ్లి వారిని రెస్క్యూ చేశారు. పటాన్‌చెరువువద్దగల పోచారం విలేజ్ ఇప్పటికీ ముంపులోనే ఉన్నది, డిస్ట్రిక్ అడ్మినిస్ట్రేషన్‌ను ఎలర్ట్‌చేశాము. వారందరినీ ఏవిధంగా ఆదుకోవాలో ఆవిధంగా ఆదుకుంటున్నాము.

ఈరోజు మొత్తం రాష్ట్రం అంతా ఈ వర్షాలవల్ల అతలాకుతలం అయినది. తీరప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆయా జిల్లాల కలెక్టర్స్‌తో మాట్లాడి వారిని ఎలర్ట్‌చేశాము, వారినుండి ఇన్ఫర్మేషన్ కూడా తెప్పించాము. ఈస్ట్‌గోదావరి, వెస్ట్‌గోదావరి, కృష్ణాలలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. రాబోయే 24 గంటల్లో తెలంగాణాలో ఎక్కువగా వర్షాలు పడే అవకాశం ఉంది. మెదక్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్‌లలో ఎక్కువగా వర్షాలు పడే అవకాశం ఉంది, అవన్నీ మానిటర్ చేస్తున్నాము. హైదరాబాద్‌లో చాలామంది చనిపోయారు. ఇప్పటిక అందిన సమాచారం ప్రకారం చూస్తే 12 మంది చనిపోయారు. రంగారెడ్డిలో ముగ్గురు, నల్గొండలో 8 మంది, ఖమ్మం, కర్నూలు, మెదక్ జిల్లాల్లో ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్కరు చొప్పున, కడపలో ముగ్గురు, కృష్ణలో ముగ్గురు, కరీంనగర్‌లో ఒకరు, వరంగల్‌లో నలుగురు, గుంటూరులో అన్ని జిల్లాలకంటే ఎక్కువగా 26 మంది చనిపోయారు. కారంపూడిలో జరిగిన ఇన్సిడెంట్‌గురించి నిన్న చెప్పాను. ఒక లాడ్జింగ్ హోటల్‌గా కొల్లాప్స్ అవ్వటంవల్ల అందులో కొందరు చనిపోయారు. ముగ్గురి డెడ్‌బాడీస్ శిథిలాలనుండి బయటకు తీశారు, మిగిలినవారి బాడీస్ తీస్తున్నారు. దీనికి అన్ని వైపుల నీరు ఉన్న కారణంగా ప్రొక్లెయినర్స్ పంపించి శిథిలాలు తొలగిస్తునారు.

**ఉ 8.40**

ఈ విధంగా రాష్ట్రం మొత్తం మీద ఈ వర్షాల వల్ల చాలా వరకు జనజీవనం స్తంభించిపోయే పరిస్థితి వచ్చింది, చాలా భయంకరమైన పరిస్థితి వుంది. దీనికి సంబంధించి మినిస్టర్స్ కూడా ఆయా ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం వుంది. జిల్లాల్లో రిలీఫ్ మెజర్స్ తీసుకోవలసిన అవసరం వుంది, ఆఫీసర్స్‌ను అయితే ఇమ్మీడియేట్‌గా వెళ్లమని చెప్పాము. గుంటూరుకు అజయ్ కల్లాం, ప్రకాశంకు సుందర్‌కుమార్, కృష్ణాకు సుకుమార్, కర్నూల్‌కు అప్పారావు, కడపకు జి.ఎన్.రావు, నల్గొండకు నాగార్జున, నెల్లూరుకు ఆర్ .సుబ్రమణ్యం, రంగారెడ్డికి జె.సి.మొహంతి, హైదరాబాదుకు జన్నత్ హుస్సేన్, మెదక్‌కు చక్రపాణి, నిజాంబాద్‌కు ఐ.వి.ఆర్ .కృష్ణారావు వీళ్లందరినీ ఇమ్మీడియేట్‌గా పంపిస్తున్నాం . వీళ్లు అక్కడికి వెళ్లి జిల్లా అడ్మినిస్ట్రేషన్‌తో సహకరించడం, అక్కడి పరిస్థితులను ఎప్పటికపుడు తెలియజేస్తూ, స్టేట్ ఆఫీస్ అయిన సెక్రటేరియట్‌తో కోఆర్డినేట్ చేస్తారని తెలియజేసుకుంటున్నాను.

అదేమాదిరిగా మినిస్టర్స్ అయితే, ఎవరి జిల్లాలో అయితే ఈ వర్షాలు లేవో, వాళ్లను మిగిలి జిల్లాలకు పంపిస్తున్నాం, వారు జిల్లా అడ్మినిస్ట్రేషన్‌తో కోఆర్డినేట్ చేస్తారు. మిగిలిన వారు అఫెక్ట్ అయిన వారివారి జిల్లాలకు పంపించడం జరుగుతుంది. అన్ని విషయాలను మీముందు పెట్టాను. నిన్న, ఈరోజు మానీటర్ చేశాం, ఇంకా చేయవలసిన అవసరం వుంది. రాబోయే 24 గంటల్లో హైదరాబాదులో భారీ వర్షాలు పడవచ్చని అంటున్నారు. కురిసిన భారీ వర్షాల వల్ల ఉస్మాన్‌సాగర్ ఫుల్ కావడం, ఫ్లడ్స్ రావడం, హుస్సేన్‌సాగర్‌కు కూడా ఎక్కువగా నీళ్లు రావడంతో, అవి పోవడానికి ఏర్పాట్లు చేయమని అధికారులకు చెప్పాం, వారు చేస్తున్నారు, అయినప్పటికీ చాలా ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. ఎప్పుడూ లేనివిధంగా ఈరోజు హైదరాబాదులో వర్షాలు పడడం వల్ల

డ్రెయిన్స్ ఓవర్‌ఫ్లో అవుతున్నాయి, వాటి కెపాసిటీ చాలడం లేదు, ఎక్కడికక్కడ రోడ్లు బ్లాక్ కావడం, రాత్రి అయితే చాలా రోడ్లు బ్లాక్ అయ్యాయి, చాలా ఇబ్బందులు వచ్చాయి, ఈవిషయంలో మనమందరం ఏవిధంగా యాక్ట్ చేయాలో ఆవిధంగా చేద్దామని గౌరవసభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

ఏ జిల్లాల్లో వరదలు వచ్చాయో, ఆ జిల్లాలకు మీరు కూడా వెళ్లి, బాధితులను పరామర్శించి, రిలీఫ్ మెజర్స్‌లో పార్టిసిపేటై, మీరు ఏమి చేయాలో అది చేయగలిగితే, ప్రభుత్వం ఎప్పటికపుడు స్పందించి ఇక్కడి నుంచి అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది. మీకు ఇంకా ఏమైనా సందేహాలుంటే చెప్పండి, వాటికి సంబంధించి చర్యలు తీసుకుందాం . ఈరోజు ఎప్పటికపుడు రిలీఫ్ మెజర్స్ తీసుకోవాలి, రెస్క్యూ ఆపరేషన్స్ టేకప్ చేయాలి, ఒకవైపు కంట్రోల్ రూములు పని చేస్తున్నాయి. ప్రతిచోట ఎక్కడెక్కడ సహాయం కావాలో ఇన్ఫర్మేషన్ ఇస్తున్నారు, వారు చేయగలిగిన పనులు చేస్తూ ముందుకు పోతున్నారు. ఏదైనా ఇన్ఫర్మేషన్ ఉంటే ఇవ్వండి, అధికారులు కూడా ఇక్కడే వున్నారు, ఆయా జిల్లాలకు సంబంధించిన అధికారులకు సమాచారం పంపించి తగు చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్):- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 13 జిల్లాల్లో ఈ భారీ వర్షాలవల్ల జనజీవనం స్తంభించిపోవడమే గాకుండా అనేకమంది మృతి చెందడం, 13 జిల్లాల్లో ఇప్పటివరకు అందిన అధికార సమాచారం ప్రకారం 65 మంది చనిపోయారని చెప్పారు. అదేవిధంగా అనేక ఇళ్లు కూలిపోవడం, పశువులు చనిపోవడం, రోడ్లకు సైతం బ్రీచెస్ ఏర్పడడం వల్ల ప్రజానీకం అష్టకష్టాల పాలయ్యారు. ఒక భయానకమైన పరిస్థితి ఏర్పడడం వల్ల ప్రభుత్వం ఉపశమనం కోసం కొన్ని చర్యలు తీసుకున్నప్పటికీ, ఇంకా యుద్ధ ప్రాతిపదిక మీద రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ మెజర్స్ తీసుకోవలసిన అవసరం వుంది. ఈరోజు కమ్యూనికేషన్ సిస్టం కూడా పూర్తిగా డిస్టర్బ్ కావడం, అంతేగాకుండా రోడ్లు సైతం చెడిపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇంతకుముందే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, రెవెన్యు మినిస్టర్‌గారు ఏరియల్ సర్వే చేశారని చెప్పారు.

హైదరాబాదులో పరిస్థితి చాలా ఆందోళనకరంగా వుంది, మొట్టమొదటిసారిగా గత 30 ఏళ్ల నుంచి లేని పరిస్థితి రాత్రి కురిసిన వర్షాల వల్ల హైదరాబాదులో కలిగింది. ఇప్పటికే 16మంది చనిపోయారని చెప్పారు, కాని వాస్తవంగా ఆ సంఖ్య చాలా వుంది. రాత్రంతా మేము అనేక ప్రాంతాలను సందర్శించడం జరిగింది. తిరగడానికి కూడా వీలు లేని పరిస్థితి నెలకొని వుంది . ఒకవైపు ఈ మూసీకి వాటర్ వదలడం, ట్యాంక్‌బండ్ కూడా పూర్తిగా నిండిపోవడం వల్ల రాత్రి కలెక్టర్‌గాని, కమిషనర్‌గాని కంట్రోలు రూము ఏర్పాటుచేసి మానీటర్ చేస్తున్నప్పటికీ, వారికి సరైన ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ లేకపోవడం వల్లగాని, ఫైర్ స్టేషన్స్‌లో ఫైర్ ఇంజన్లు అందుబాటులో లేకోవడం వల్ల అంతగా చేయలేకపోయారు. మూసీని ఆనుకుని వున్న బస్తీలన్నీ పూర్తిగా జలమయం అయ్యాయి. ఆ ప్రాంత వాసులను రాత్రికి రాత్రి అక్కడి నుంచి షిఫ్ట్ చేయడానికి కమ్యూనిటి హాల్స్ కూడా అందుబాటులో లేకపోవడం వల్ల అక్కడ కొంతమందిని రిక్వెస్ట్ చేసి ఆ కాంప్లెక్సులకు తరలించడం జరిగింది. ఉదయానికి కూడా బయటకు రాలేని పరి స్థితి వుంది. బస్తీలన్నీ పూర్తిగా జల దిగ్బంధనంలో చిక్కుకపోయాయి.

మూసీ నాలా ప్రక్కన వున్న స్లమ్స్ పూర్తిగా కొట్టుకుని పోవడం జరిగింది. చాలామంది అర్ధరాత్రి నుంచి ఎటువంటి రిలీఫ్ లేకుండా ఇబ్బంది పడుతున్నారు. రిలీఫ్ మెజర్స్ కోసం ఆ ప్రాంతంలో ఎం .ఆర్ .ఓ, ఇతర అధికారులు ప్రయత్నం చేస్తున్నప్పటికీ, వాళ్ల వద్ద ఎసెన్షియల్ కమోడిటీస్ లేకపోవడం వల్ల సరిగా సహాయం చేయలేకపోతున్నారు. పరిస్థితి చాలా భయానకంగా వుంది, రాబోవు 24 గంటల్లో మళ్లీ భారీ వర్షాలు వున్నాయని ఫోర్‌క్యాస్ట్ చెబుతున్నారు. కావున లోతట్టు ప్రాంతాలు, మూసీకి పక్కన వున్న స్లమ్స్‌లో వుండే ప్రజలను రక్షించడానికి కార్పోరేషన్ వారుగాని, కలెక్టర్ గాని ఆయా కమ్యూనిటి హాల్స్‌ను వారి ఆధీనంలోకి తీసుకుని, ప్రజలను అక్కడికి చేర్చి, వారికి కావలసిన ఆహార పదార్థాలను సప్లై చేయవలసిన అవసరం వుంది. కొంతమంది పిల్లలు నాలాల్లో కొట్టుకుపోతున్నారు. బస్తీ వాసులు, పోలీసులు ప్రయత్నం చేస్తున్నా వారి బాడీస్ లభ్యం కావడం లేదు . పరిస్థితి చాలా

భయానకంగా వుంది. నా నియోజకవర్గంలో రాత్రి, ఉదయం నేను తిరగడం జరిగింది, నాగమయ్య కుంట, అరుంధతి నగర్ ప్రాంతాలు పూర్తిగా జలమయమైపోయి, బయటకు రాలేని పరిస్థితి వుంది. ఫైర్ ఇంజన్లతో నీటిని తోడి వారిని రక్షించవలసిన అవసరం వుంది. రీటెయినింగ్ వాల్స్ లేకపోవడం వల్ల మూసీ నాలా ప్రక్కన వున్న లొకాలిటీస్ అన్నీ నీటితో నిండిపోయాయి. కావున ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, దయచేసి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని సిటీ ఎం .ఎల్ .ఎ .లతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, రిలీఫ్ మెజర్స్ కోసం రూ.10 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను.

హైదరాబాదులో పరిస్థితి ఈవిధంగా వుంటే, రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షం తాకిడికి గురైన 13 జిల్లాల విషయంలో కూడా ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే కావలసిన రిలీఫ్ మెజర్స్, పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాను. అవసరమైతే ఇన్‌ఛార్జ్ మినిష్టర్లు సమావేశాలు ఏర్పాటు చేసి, సంబంధిత ఎం.ఎల్ .ఎ .లను కలుపుకుని యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకుని ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ పరిస్థితిని దృష్టిలో వుంచుకుని మిమ్ములను కోరేదేమంటే మీరు వెంటనే బి .ఎ .సి . మీటింగును ఏర్పాటు చేసి, రెండు రోజులు హౌస్‌ను అడ్జోర్న్ చేసినట్లయితే, శాసనసభ్యులందరూ తమతమ నియోజకవర్గాల్లో పర్యటించి, పునరావాస కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను ఆదుకోవడానికి అవకాశం వుంటుంది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారిని ఒక విషయం అడుగుతున్నాను.

ఉ.8.50

ఈ వర్షాభావానికి గురైన వారిని ఆదుకోవటం కోసం, ప్రభుత్వం వైపు నుండి రిలీఫ్ మెజర్స్ చేయడం కోసం డబ్బు విడుదల చేస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను. అవసరమైతే , ముఖ్యమంత్రిగారు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరి సహాయ సహకారాలతో ప్రజలందరినీ ఆదుకోవటానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను.

SRI ASADUDDIN OWAISI (Charminar): Madam Speaker, It is a great tragedy - very great calamity. Due to heavy rainfall throught-out the State, 65 deaths have occurred and more than one thousand houses have been damaged. A number of people are under the influence of heavy rainfall. All our Party M.L.A visited their respective Constituencies. I want to thank the Collector of Hyderabad and the Municipal staff for working through-out the night. The Collector and the Municipal Commissioner were going around all the places till 4-30 - 5-00 in the morning. I request the Chief Minister to kindly give permission to the Municipal Corporation of Hyderabad to hire some private labour because the Emergency Squad is short of staff. In places where there is inundation the Municipal Emergency Squad has very less staff. These times, number of telephone calls are being made to the Emergency Squad and people want them everywhere. I request the Chief Minister to give permission to the MCH Commissioner or do whatever that can be done so that these squads can be sent with additional labour to low-lying areas where lot of water is still stagnating.

The worst area in the old city is Toli-chowki called Adeem colony. But fortunately due to the intervention of the Collector and the MCH ,boats were arranged and people were evacuated. In many places in my Constituency like Bilal Nagar in Chandrayana Gutta, Kallarkatta, Yakutpur, Ganganagar and so many places, people have been evacuted and shifted to Shadikhanas - Marriage Halls. I request the Chief Minister to kindly sanction at least Rs. 5 to 6 crores to the Collector, Hyderabad so

that relief measures can be taken . A number of people say more than one thousand people are staying in Shadikhanas, where temporary structures have been crected. Whatever is agreed in BAC will be honoured by us. Let a meeting be called by the concerned Minister - Sri Sivaprasada Rao with all the city MLAs where we can give our opinion and if he has time we take him to some selected places where a lot of damage has taken place and a number of houses have been inundated.

డా. కోడెల శివప్రసాద్‌రావు(నర్సరావుపేట): అధ్యక్షా, గత రెండు రోజులుగా కురుస్తున్న విపరీతమైన వర్షాల వల్ల రాష్ట్రంలోని అనేక జిల్లాలు అతలాకుతలం అయ్యాయని మనవి చేస్తున్నాను. అందులో గుంటూరు జిల్లా పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని మనవి చేస్తున్నాను. ఇప్పటి వరకు సుమారు 40 మంది మృతి చెందినట్లు వార్తలు వస్తున్నాయి. గుంటూరు, తెనాలి, నర్సరావుపేట, కారంపూడి, రెంటచింతల, సత్తెనపల్లి మొదలైన ప్రాంతాలు చాలా వరకు మునిగిపోయాయి. పట్టణాలలోని లోతట్టు ప్రాంతాలు అన్నీ కూడా మునిగిపోయాయి. అక్కడ వేలాదిమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహార పానీయాలు ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా కారంపూడిలో వాన నుండి ప్రాణం కాపాడుకోవడం కోసం ఒక లాడ్జి కప్పు పైకి ఎక్కినపుడు , అది కూలి దాదాపు 12 లేక 13 మంది వాగులో కొట్టుకుపోయారు. అదేవిధంగా లక్షలాది ఎకరాల వరి పంట నాశనం అయిపోయింది. ప్రారంభ దశలో ఉన్న వాణిజ్యపంటలు అన్నీ ముంపుకు గురి అయ్యాయి. ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు గౌరవ ముఖ్యమంత్రిగారు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి చర్యలు తీసుకోవటం గతంలో కూడా చూశాము. నిన్న, మొన్న జరిగిన డిఎస్‌సి పరీక్షలు సహాయక చర్యలకు కొంత అంతరాయం కలిగించాయి. సీనియర్ అధికారులు, రెవిన్యూ అధికారులు ఈ పరీక్షల నిర్వహణలో ఉండటం వల్ల వెంటనే సహాయక చర్యలు చేపట్టలేక పోయారు. బాధిత ప్రజలను వెంటనే ఆదుకోవాలి. ఖర్చుకు వెనుకాడకుండా సహాయక చర్యలు చేపట్టాలి. వారికి వెంటనే పని కల్పించే విధానం చూడాలి. గోదావరిలో ప్రయాణం, కాని త్రాగటానికి మంచినీరు లేదు అన్నట్టుగా, వర్షాల వల్ల ఇంత పంట నష్టం, జన నష్టం కలిగినా , నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వాయర్లలో నీరు గత సంవత్సరం కంటే చాలా తక్కువ పరిమాణంలో ఉన్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను. నాగార్జునసాగర్‌లో 518 అడుగులు, శ్రీశైలంలో 850 అడుగుల నీరు మాత్రమే ఉంది. దీనివల్ల భవిష్యత్తులో తలెత్తపోయే ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని రైతులను ఆదుకునే కార్యక్రమాలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI K. KOTESWARA RAO (Madhira) : Madam Speaker, cyclone has created a great havoc in our state. గత రెండు, మూడు రోజులుగా రాష్ట్రంలో అనేక జిల్లాలలో కురిసిన కుంబవృష్టి వల్ల చాలా తీవ్రంగా నష్టపోయిన పరిస్థితిని చూస్తున్నాము. రాకపోకలకు అంతరాయం కలిగింది. ప్రజాజీవనం స్థంబించిపోయింది. ఎక్కడికక్కడ అన్నీ స్టాల్ అయిన పరిస్థితిని గమనించాము. ఈ రాష్ట్ర చరిత్రలో particularly in respect of Hyderabad, I remember to have read in the news papers at that time that a great cyclone had hit Hyderabad city ie., I think in 1970-71 when I was a student. హైదరాబాదులోనే కాకుండా కర్నూలు, కడప, గుంటూరు, ప్రకాశం, నల్గొండ జిల్లాలలో కూడా అత్యధిక ప్రాణ నష్టం సంభవించిన పరిస్థితులు ఉన్నాయి. పత్రికలలో మృతుల సంఖ్య చూస్తే 70కిపైగా, ప్రభుత్వ సమాచారం ప్రకారం చూస్తే 60కి పైగా మృతి చెందినట్లు కనపడుతున్నది. వాణిజ్య పంటలు ప్రారంభ దశలో ఉన్నాయి. వరి పొలాలు నాట్లు వేసి కొంత దశకు వచ్చాయి. అందువల్ల అపారమైన నష్టం వాటిల్లింది. Government has acted very spontaneously in this respect. Immediately helicopters have been arranged to rescue the people who were on the top of the bus. ప్రభుత్వం కూడా వెంటనే స్పందించి నంద్యాల ప్రక్కన ఉన్న ప్రాంతాల వారిని హెలిక్యాప్టర్ ద్వారా సురక్షిత ప్రాంతాలకు చేరవేసిన పరిస్థితి ఉంది. వరదల వల్ల బోట్లు మునిగిపోయి చాలా మంది మరణించిన పరిస్థితిని చూస్తున్నాము. అనేక ప్రాంతాలలో దాదాపు 70 మందికి పైగా మరణించారు. మొన్న వచ్చిన గోదావరి వరదల వల్ల కూడా ప్రాణ నష్టం జరుగ కుండా ప్రికాషనరీ మెజర్స్ తీసుకొని, వరద నష్టాన్ని నివారించగలిగాము. ఇది స్పాంటేనియస్‌గా వచ్చింది. పెద్ద నదులు కాకుండా,

వాగులు పొర్లి, వంకలు పొర్లి, ఏర్లు సెలయేర్లు అవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. శాసనసభ్యులంతా ఆ ప్రాంతాలకు వెళ్లవలసిన పరిస్థితి ఉంది. Already ministers have been deployed in their respective districts.అలాగేఅఫీషియల్స్ అంతా అన్ని జిల్లాలకువెళ్లాలి. ఒక్కో సీనియర్ ఐఎఎస్ అధికారిని డిప్లాయి చేసి అక్కడ ఉన్న అడ్మినిస్ట్రేషన్‌తోబాటు కోఆర్డినేట్‌చేసి కార్యక్రమాలు తీసుకోవటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. అలాగే రోడ్సు కమ్యూనికేషన్సు వ్యవస్థను వెంటనే పునర్వ్యవస్థీకరించవలసిన అవసరం ఉంది. దీనికి వెంటనే ముఖ్యమంత్రిగారు అడిక్వేట్‌గా నిదులు మంజూరు చేసి, రవాణావ్యవస్థను బాగు పరచాలని, ప్రభుత్వం తరపున సత్వర చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

ఉ.9.00

నష్టపోయిన రైతాంగానికి సత్వరమైన కార్యక్రమాలు, చర్యలు ఈ ప్రభుత్వం చేపట్టాలని మరొక్కసారి కోరుతున్నాను . ప్రాణనష్టం జరిగిన వారికి ఎక్స్‌గ్రేషియా నిన్న ప్రకటించడం జరిగింది . ఎక్కడికక్కడే సహాయ సహ కారాలు అందేటట్లుగా అన్ని చర్యలు ప్రభుత్వం చేపట్టాలని కోరుచున్నాను . అవసరం అయితే, అసెంబ్లీని రెండు రోజులపాటు, వాయిదా వేసి శాసనసభ్యులు, అందరు కూడా ప్రజలకు సహాయం చేయడానికి వీలు అవుతుంది . మంత్రులు , శాసనసభ్యులు, అక్కడే వుండి, ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకురావడానికి అవకాశం వుంటుంది . అలా కృషిచేయడానికి వీలు కల్పించవలసిందిగా ఈ సందర్భంగా కోరుచున్నాను . ఈ అవకాశంఇచ్చినందుకు తమకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తు సెలవు తీసుకుంటున్నాను .

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ):- అధ్యక్షా, రాష్ట్రం తరచూ అతివృష్టి , అనావృష్టికి గురి అవుతూ, రాష్ట్రపరిస్థితిని చిన్నాభిన్నం చేస్తూ చే స్తూ వుంది . గత రెండు రోజులుగా మన రాష్ట్రంలో కురిసిన భారి వర్షాల వల్ల జల దిగ్బ ంధనం జరిగింది . ఊర్లకు ఊర్లే జనజీవనం స్థంభించి పోయిన సంఘటన మనం చూస్తున్నాము . అంతేకాదు, ఈ వర్షాల వల్ల దాదాపుగా 70 మంది కి ప్రాణనష్టం జరిగింది అని పత్రికల్లో చూడడం జరిగింది ఈ రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు వెంటనే సంబంధించి ఇంకా నష్టం జరుగకుండా , ఆదుకోవడం జరిగిందని తెలియచేసుకుంటున్నాను . యుద్ధప్రాతిపదికపై పునరావాస చర్యలు కూడా వెంటనే చేపట్టడం జరిగింది . ఈరోజు ఎక్కువగా నష్టం జరిగిన ప్రాంతాలు చూస్తే, కర్నూలు జిల్లాలో నంద్యాల ప్రాంతంలో ఎక్కువగా నష్టం జరిగింది . నంద్యాలలో 37 . 68 శాతం వర్ష ం పడడం జరిగింది . నంద్యాలలో కుందు నది, దాని ఉపనదులు అయిన మద్దిలేరు కు వరదలు రావడంతో, నంద్యాల పట్నం , ఆళ్లగడ్డ ఇవన్ని కూడా ప్రజలు బయటకు రాలేని పరిస్థితి అక్కడ ఏర్పడింది . ముఖ్యమంత్రిగారు వెంటనే స్పంధించి రెవిన్యూ మంత్రిగారిని హెలికాప్టర్ ద్వారా పంపించి అక్కడ సర్వే చేయించడం జరిగింది వారితో మేము కూడా వెళ్లడం జరిగింది వాతావరణం అనుకూలించకపోవడంతో, హెలికాప్టర్ లాండు కాలేక తిరిగి వెనక్కు రావడం జరిగిందిని తెలియచేసుకుంటున్నాను . అంతేకాదు, ఆళ్లగడ్డ తాలూకాలో చిన్న దోజనము గ్రామములో కడప డిపో నుండి కర్నూలు డిపొకు వెళ్లే బస్సు ఆ గ్రామంలో ఆగిపోతే, వెంటనే ముఖ్యమంత్రిగారు స్పంధించి, అక్కడికి హెలికాప్టర్‌ను పంపించి 45 మంది ప్రాణాలను కాపాడడం జరిగిందని కూడా నేను తెలియచేసుకుంటున్నాను . ఈరోజు ఈ వర్షం వల్ల ముఖ్యంగా, ఎన్నో ఇళ్లు కూలి పోవడం జరిగింది మొన్ననే ఆర్థిక మంత్రిగారు ఈ సంవత్సరం వర్షాలు మంచి సమయంలో పడుతున్నాయి – కాబట్టి, గత సంవత్సరం కంటె, ఈ సంవత్సరం ప ంట దిగుబడి ఎక్కువగా చేసుకుంటామని చెప్పిన సంఘటన మర్చిపోకముందే మళ్లీ మన రాష్ట్రానికి ఉపద్రవం రావడం దురదృష్టకర సంఘటనగా నేను భావిస్తున్నాను . అంతేకాదు, ఈరోజు రైతులు ఇంట్లో

నిల్వ చేసుకున్న ధాన్యాలు కూడా నానిపోయాయి . ఆ విధంగా కూడా నష్టపోవడం జరిగింది . సామన్య ప్రజానీకం -- నంద్యాల పట్టణంలో అయితే, 300 కుటుంబాలు ఇంట్లో నుండి బయటికి రాలేక, విధి లేని పరిస్థితుల్లో అలాగే వుండిపోవడం జరిగింది ఆళ్లగడ్డ తాలూకాలో, కూడా ఇప్పటికి కూడా పెద్ద కందుకూరు గ్రామంలో 6 మంది యువకులు చెట్టుమీద నిన్నటి నుంచి ఈరోజు వరకు కూడా వుండడం జరిగింది . లేటు అయిపోయిందని, నిన్న నైట్ అయిందని వారిని తీసుకురాలేకపోయామని,ఉదయం బయటకు తెచ్చే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని చెప్పడం జరిగింది . మా జిల్లాలో అధికారికంగా చూస్తే ఒక్కరు మాత్రం మరణించినట్లుగా అధికారుల ప్రకటనలు తెలియచేస్తున్నాయి . రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడే కాదు, వరదలు అయితేనేమి, కరువులు అయితేనేమి , వెంటనే స్పంధించి , ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఆదుకోవడం జరిగింది . అందరి కంటె ముందుగా మన ముఖ్యమంత్రిగారు ఆయా ప్రాంతాలలో ఉన్న మంత్రులు, ఎంఎల్ఏలు ను మీ ప్రాంతాలలో – విపత్తు జరిగింది – వెంటనే వెళ్లండని ఆదేశాలు ఇవ్వడం జరిగింది అధికారులను, ప్రజాప్రతినిధులను అక్కడికి పంపించి ప్రజానీకాన్ని ఆదుకొని చర్యలు చేపట్టడం జరిగింది . అందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను . చనిపోయిన వారికి లక్ష, రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించడం జరిగింది . అందుకు కూడా ధన్యవాదాలు తెలియుచేసుకుంటున్నాను . ఈ వర్షం నీరు వల్ల రేపు మంచి నీరు అంతా కలుషితం అయి కలరా సోకే ప్రమాదం వుంది . కాబట్టి, దాని మీద కూడా వెంటనే శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది . దీనికి యుద్ధప్రాతిపదికని నష్టపోయిన వీరందరిని ఆదుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను . డిఎస్‌సి పరీక్ష వ్రాయడానికి అవాంతరం ఏర్పడి, చాలా మంది యువకులు పరీక్ష వ్రాయులేకపోయారు . కాబట్టి రిఎగ్జామ్ కండక్టు చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారికి తెలియచేసుకుంటున్నాను . మాప్రాంతాన్ని ప్రత్యేకంగా ఒకసారి సందర్శించాలని , మాకు తగిన న్యాయుం చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎం . పెద రత్తయ్య (ప్రత్తిపాడు) :- అధ్యక్షా, ఇటీవల కురిసిన వర్షాలవల్ల గుంటూరు జిల్లాలో రాష్ట్రంలోకన్నా ఎక్కువ నష్టం జరిగింది . ఎందుకంటె, డిప్రెషన్ కంటె ముందు రెండు,మూడు రోజులు కంటిన్యుయస్‌గా రేన్స్ మా జిల్లాలో పడడం జరిగింది . దానికి తోడు డిప్రెషన్ రావడంతో, ఎక్కువ లాసు కావడం జరిగింది . లెక్కల ప్రకాంం ఇప్పటికే 19 మంది చనిపోయారు . 6 గురి గురించి ఇంకా డిసైడ్ చేయాల్సి వుంది అని చెపుతున్నారు ఇవాళ, ముఖ్యంగా మా జిల్లాలో నక్కవాగు, కుప్పగుంజి, నక్కలూరు, నల్లమడ, గుంటూరు నాల అని పెద్ద పెద్ద వాగులు ఏ కొంచెం వర్షం వచ్చినా కూడా యివి నిండా ప్రవహించడం, వరదలు రావడం – క్రాప్స్ డామేజి కావడం కాకుండా, ఆస్థులకు నష్టం జరుగుతూ వుంది . ఈ విధంగా జరుగుతుంటె, ఇటీవల ప్రభుత్వం డ్రెనేజిలు కూడా చాలావరకు నిధులు కేటాయించి టేకప్‌చేయడం జరిగింది . చేసినటువంటి వాటికి కంటె ఇంకా చేయాల్సినవి చాలా వున్నాయి . చేయాల్సిన వాటివల్ల చేసినవ కూడా దెబ్బ తినడం జరిగింది . మా అనుభవంలో గతంలో వచ్చిన వర్షాల వల్ల పడిన గండ్లు పూడ్చడానికి ప్రభుత్వం సరిగా నిధులు కేటాయించకపోవడం వల్ల దాని వల్ల కూడా నష్టం జరిగింది . ఇక్కడికి వచ్చి ఎంత మొత్తుకున్నా కూడా పూడ్చిన వాటికి డబ్బులు రాని పరిస్థితి వుంది .

ఉ.9.10

అదే విధంగా గతంలో పడిన గండ్లను ఇంకా పూడ్చవలసి ఉంది. నిధులు ఎంత ఖర్చయినా సరే ప్రభుత్వం యుద్ధప్రాతిపదిక మీద శ్రద్ధ తీసుకుని వాటిని పూడ్చాలి. ప్రత్యేకంగా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి గారికి పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను. అనుభవంలో ఇక్కడ కొంత చూస్తున్నాము. మేము ఎప్పుడు అడిగినా 'అయిపోయాయి' అనే మాట డిపార్ట్‌మెంట్ వారు చెబుతూ, ఎప్పుడూ ఏదో అడుగుతారు అనే ఫీలింగ్‌తో ఉంటారు. అటువంటి సమాధానం లేకుండా అవసరమయిన నిధులు కేటాయించాలని కోరుతున్నాను. వేసిన నాట్లు కూడా చాలా వరకూ దెబ్బతిన్నాయి. నాలుగయిదు రోజులకు ముందు కూడా

వర్షాలు పడి వేసిన నాట్లు పోయాయి. అంతకు ముందు కూడా నాట్లు మునిగిపోయి, నష్టం వచ్చింది. నారుమళ్లు దెబ్బతిన్నాయి. మళ్లీ నారుమళ్లు వేసుకోవలసిన పరిస్థితి ఉంది. మినుము, పెసర, నువ్వులు వంటి మెట్ట పైర్లు దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాలలో పంటలు కోశారు. కొన్ని ప్రాంతాలలో కోసే స్థితికి వచ్చింది. సోయాబీన్స్ పంట పూర్తిగా దెబ్బతినే పరిస్థితి ఉంది. మన ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత రిలీఫ్ మెజర్స్ తీసుకునే విషయంలో అటెన్షన్ తీసుకోవడంలో ఎటువంటి లోపం లేదు. దీనిని ప్రత్యేకంగా చెప్పక్కర లేదు. ఆల్‌రెడీ ముఖ్యమంత్రిగారు తగిన మెజర్స్ తీసుకున్నారు. అక్కడి డిపార్ట్‌మెంట్స్ అలర్ట్‌గా ఉన్నాయి. ఆఫ్టర్ ఎఫెక్ట్స్ టేకప్ చెయ్యాలి. ముఖ్యంగా డ్రెయినేజ్ డిపార్ట్‌మెంట్ ఎంతో అలెర్ట్‌గా ఉండాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం .ఎస్. పార్థసారధి (కదిరి): అధ్యక్షా, రాయలసీమలోని ప్రాంతాలలో అతి తక్కువ వర్షపాతం ఉంటుంది కనుక బహుశా వరదల ప్రభావం లేదనే ఆలోచన ఉండవచ్చును. దురదృష్టం ఏమంటే ఉన్నటువంటి వాగులు,వంకలు ఆక్యుపై చేసుకున్న కారణంగా,ఉన్న చెరువులను మెయిన్‌టెనెన్స్ చేయడంలో అధికార యంత్రాంగం కానీ నీటి వినియోగదారుల సంఘాలు కానీ శ్రద్ధ చూపని కారణంగా లింక్ వ్యవస్థ మాదిరిగా పైన చెరువు తెగితే, దాని తరువాతది, దాని తరువాతది – ఈ రకంగా చెరువులు తెగిపోయి, అతి తక్కువ వర్షం వచ్చినా, మా ప్రాంతాలలో ప్రమాదాలు జరిగిన పరిస్థితి చాలా ఎక్కువగా ఉంది. ఉదాహరణకు 3 సంవత్సరాల క్రితం మదనపల్లి ప్రాంతంలో పైన గల ఒక చెరువు తెగిన కారణంగా, లింక్ ఛానల్‌గా 7 చెరువులు తెగి, కేవలం 1 గంటా, 15 నిమిషాలు నీరు ప్రవహించి, దాదాపు 18 మందిని బలి తీసుకోవడం జరిగింది. కనుక ఈ రోజున అధికార యంత్రాంగానికి ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. చిన్న చెరువు కానీ పెద్ద చెరువు కానీ మొత్తం అన్నిటినీ పర్యవేక్షించి అక్కడ గల లోటుపాట్లను వెంటనే సరిచెయ్యాలని ఆదేశించాలి. రోడ్ల వ్యవస్థ ప్రత్యేకంగా కదిరి,మల్లేపల్లిలలో రోడ్డు బ్రిడ్జి లేక దాదాపు 18 గ్రామాలకు సౌకర్యం లేని పరిస్థితి ఉంది. ఎరదొడ్డి ప్రాంతంలో 10 గ్రామాలకు రవాణా వ్యవస్థ పూర్తిగా స్థంభించిపోయింది. చిన్న వర్షానికే మద్దిలేరు ప్రాంతాలలో నీరు బాగా ప్రవహించిన కారణంగా రవాణా స్థంభించిపోయింది. ఎన్.హెచ్ 7లో సంకేపల్లి వద్ద ఇప్పటికే నలుగురు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఆ ప్రాంతంలో బ్రిడ్జి ఇంతవరకూ పూర్తికాని కారణంగా ఏ చిన్న వర్షం వచ్చినా ఎన్.హెచ్ 7రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం అవుతోంది. ఆ బ్రిడ్జి నిర్మాణం చెయ్యకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే తీసుకోవలసిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తే, అత్యవసర సర్వీసుగా ఫైర్ ఇంజన్స్ రావాలి. కానీ దురదృష్టవశాత్తు, ఫైర్ ఇంజన్స్‌కు కావలసిన టైర్స్ కానీ ఇతరత్రా సదుపాయాలు లేకపోవడు, 10 మండలాలకు ఏకైక వ్యవస్థగా ఉన్న ఫైర్ సర్వీస్ సరిగ్గా లేకపోవడం అనేది బాధాకరమైన విషయం . ఏదయినా ప్రమాదం జరిగిన తరువాత తీసుకునే మెజర్స్ కంటే, ప్రమాదం రాకముందే అవసరమయిన చర్యలు తీసుకోవాలి. సైక్లోన్ ఎప్పుడు వచ్చినా 50 నుండి 60 శాతం వరకూ చెరువులు నిండుతాయి. ఓవర్ ఫ్లో అయితే అక్కడ మనకు గల మద్దిలేరు వాగులో, ఆ ప్రాంతాలలో ఇల్లీగల్ ఆక్యుపేషన్స్ వల్ల 15 నిమిషాల పాటు నీరు ఎక్కువగా వచ్చినా, ఆ ప్రాంతంలో అనేక విధాలుగా పేదప్రజల ఇళ్లు పోతున్నాయి. అక్రమ కట్టడాలను తొలగించి, ఫ్రీ ఫ్లో ఉంటే, మా ప్రాంతంలో ప్రమాదాలు తగ్గుతాయి. ఇక్కడ గల చెరువులు చిన్నవి కానీ పెద్దవి కానీ సక్రమంగా పర్యవేక్షించాలి. ముఖ్యంగా అధికార యంత్రాంగం పెద్ద చెరువులను మాత్రమే పర్యవేక్షించడం జరుగుతోంది. దానికి పైన గల చిన్న చెరువు తెగితే, తరువాతి చెరువు తెగడం, లింక్ వ్యవస్థగా వచ్చి, ఇబ్బంది వస్తుంది కనుక మాగ్జిమం వారం రోజులలోగా అన్ని చెరువులను పర్యవేక్షించి, లోటుపాట్లను సరిచెయ్యాల్సిందిగా కోరుతున్నాను.

جناب سید سجاد- محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ کل بارش کی وجہہ سے شہر حیدرآباد میں کافی تباہ کاریاں ہوئی ہیں- کلکٹر حیدرآباد، کمشنر بلدیہ، پولیس کمشنر کا ملخوص (South Zone) ڈی سی پی اور (West Zone) اے سی پی، آصف نگر کے علاوہ سنتوش نگر کے انسپکٹر اور گولکنڈہ پولیس اسٹیشن کے انسپکٹرس کا شکریہ ادا کرتا ہوں جنہوں نے کافی مدد کی - جب میں 12 بجے شب چیف منسٹر صاحب کو فون پر بات کیا کہ میرے حلقہ کافی متاثر ہوا ہے- اس پر چیف منسٹر صاحب نے کلکٹر حیدرآباد کو ہدایت کی وہ حلقہ کاروان کا دورہ کریں- کلکٹر حیدرآباد میرے ساتھ تمام علاقوں کا دورہ کیا انھوں نے ہماری کافی مدد کی- بارش کی وجہہ سے کافی تباہ کاریاں ہوگئی ہیں- بارش کی وجہہ سے غریب لوگ اپنے اپنے گھروں میں بلبلا رہے تھے- ان لوگوں کو کشتیوں کے ذریعہ گھروں سے باہر نکالا گیا- میں بھی صبح 8 بجے تک لوگوں کو منتقل کرتا رہا- میں پورے آفیسرس کا شکریہ ادا کرتا ہوں- شہر بھی بارش کی وجہہ سے کافی متاثر ہوا ہے- اسلئے یہاں کی ریلیف کیلئے 6 کروڑ روپیے اجراء کئے جائیں- محترمہ اسپیکر صاحبہ آپ کے ذریعہ حکومت کی توجہ دلانا چاہتا ہوں کہ بلدیہ کے ایمرجنسی اسکواڈ کی تعداد میں اضافہ کیا جائے بارش کی وجہہ سے جو نقصانات ہوئے ہیں اگر بروقت اس کا نوٹ لیتے تو اتنا نقصان نہیں ہوتا- میں اسپیکر صاحبہ آپ سے کہ ذریعہ شہر کے انچارج منسٹر مسٹر شیوم پرشاد راؤ صاحب سے جنہوں نے کل تیقن دیا تھا کہ شہر حیدرآباد کے تمام اراکین کے ساتھ ایک میٹنگ طلب کی جائیگی- لیکن ہم لوگوں کو میٹنگ کی کوئی اطلاع نہیں ملی- میں چیف منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں کہ انہوں نے ہمارے لئے کافی مدد کی ہے- شہر کے کئی سلم علاقوں میں بلدیہ کی کوئی سہولتیں نہیں ہیں- ڈرینج کی کوئی سہولتیں نہیں- بیگم پیٹ، جوبلی ہلز کا پانی کاروان کے ندیم کالونی میں آتا ہے جس کی وجہہ سے کافی تباہ کاریاں ہوئی ہیں- میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں کہ شہر حیدرآباد کے متاثرعلاقوں کی مرمت کیلئے 6 کروڑ روپیے اجراء کئے جائیں-

కోరుతున్నాను.

శ్రీ పి. పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, గత 4 రోజులుగా పడుతున్న వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 73 మంది మరణించారు. ప్రత్యేకంగా గుంటూరు జిల్లాలో 33 మంది చనిపోవడం జరిగింది. వారిలో 14 మందిని ఇంతవరకూ గుర్తించారు. మిగతా వారు వాగులో మునిగిపోయి కొట్టుకుపోయారు. ఇంతవరకూ వారిని గుర్తించలేదు. రాకపోకలు స్థంభించిపోయాయి. కమ్యూనికేషన్స్ దెబ్బతిన్నాయి. చిలకలూరిపేటలో ఓగేరు వద్ద వరద రావడం 1969 తరువాత ఇది రెండవసారి . నేషనల్ హైవేలో ఉంది.రాకపోకలు పూర్తిగా స్థంభించిపోతాయి. ఓగేరు వద్ద గల గ్రామాలు జలమయం అయినాయి. చిలకలూరిపేట పట్టణంలో సగం జలమయం అయి, ఇళ్లన్నీ నీటిలో మునిగిపోయాయి. చిలకలూరిపేట మండలంలో కొన్ని గ్రామాలు , జిల్లా వ్యాప్తంగా కొన్ని మండలాలలో కూడా ఈనాడు జలదిగ్బంధంలో మునిగిపోవడం జరిగింది. రైతాంగానికి ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు వర్షానికి దెబ్బతిన్నాయి. కాలువలు, మోటార్లు, ఎల్.ఐ స్కీములు దెబ్బతినడం జరిగింది. ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవలసిన పరిస్థితి ఉంది.

ఉ.9-20

నియోజక వర్గాలకు శాసన సభ్యులు వెళ్లవలసి వున్నందున అసెంబ్లీకి కూడా నాలుగు రోజులు సెలవు ప్రకటిస్తే బాగుంటుంది. కొన్ని గ్రామాలకు వాగులు, వరదలు వచ్చినందువలన డి.ఎస్.సి. పరీక్షలకు వెళ్లవలసిన విద్యార్థులు హాజరు కాలేకపోవడమనేది కొంత జరిగింది. లక్షలాది ఎకరాల ప్రత్తి, ఇతర పంటలు పూర్తిగా దెబ్బతినిపోవడం జరిగింది. పూర్తిగా దెబ్బతిన్న రైతాం గానికి , పూర్తిగా దెబ్బతిన్న ప్రాంతాలను కరువు ప్రాంతంగా ప్రకటించి ప్రభుత్వం వారికి సహాయ సహకారాలు అందించవలసిన అవసరం ఎంతయినా వున్నది. వోగేరు వాగుపై బ్రిడ్జ్ కన్స్ట్రక్ట్ చేస్తున్నారు. అక్కడ రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయిన కారణంగా

ముఖ్యమంత్రిగారు నేషనల్ హైవే వారిని కాంటాక్ట్ చేసి అది త్వరలో పూర్తి చేయాలని కోరుతున్నాను. వాగులు, వరదలు వచ్చిన సందర్భంగా పూర్తిగా దెబ్బతిన్న పేద ప్రజలకు పునరావాసం కల్పించాలని , పూర్తి సహాయ సహకారాలు అందించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇప్పుడు చాల మంది సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోజు వాస్తవ పరిస్థితి కూడా చాల భయంకరంగా వున్నది. చాలా జిల్లాల్లో ప్రాణ నష్టమే గాకుండా ఆస్తి నష్టం కానీ, టోటల్‌గా కమ్యూనికేషన్స్ కట్ అయిపోవడం కానీ ఇవన్నీ జరిగాయి. ఈ రోజు ఒంగోలు నుండి గుంటూరు నేషనల్ హైవే మొత్తం కూడా బ్లాక్ అయిపోయాయి. మద్రాసుకు కూడా ఫోన్ చేసి వెహికల్స్ రానియ్యకుండా చేయడం , ఆ విధంగా ఏమేమి ప్రికాషన్స్ తీసుకోవలయునో అవన్నీ తీసుకున్నాము. హైదరాబాదుకు కూడా వెహికల్స్ వచ్చే అవకాశం లేకపోతే దీనికి కూడా సమాచారం ఇచ్చి ఎక్కడికక్కడ సెట్ చేయమని , వెహికల్స్‌ను కూడా ఎక్కువగా పంపియ్యవద్దని చెప్పడం జరిగింది. కొన్ని విలేజెస్ ముంపుకు గురి అయ్యాయి. ఆరు మంది చెట్టు మీద వున్నారని ఇప్పుడే శోభానాగిరెడ్డిగారు చెప్పారు. నిన్న అయితే ఒక పోలీసు స్టేషన్ మీద కొంత మంది వుండడం జరిగింది. ఒక బస్సు మీద కూడా కొంత మంది వున్నారు. పటాన్‌చెరువులో ఒక చిన్న గుట్ట మీద ఇద్దరు మనుషులు వుండడం, ఈ విధంగా మొత్తం మీద చూస్తే చాలా ప్రదేశాలలో ఈ మాదిరిగా వుండే పరిస్థితి వున్నది. వీళ్లందరిని కూడా కాపాడవలసిన అవసరం వున్నది. జిల్లా అడ్మినిస్ట్రేషన్‌ను పూర్తిగా అప్రమత్తం చేశాము. ఈ రోజు పెద రత్తయ్యగారు కానీ ఇంకా చాలామంది మాట్లాడుతూ డ్రైనేజ్ వర్క్స్ గురించి చెప్పారు. అవన్నీ బ్రీచెస్ అయినాయని వాటిని టేకప్ చేయాలని చెప్పారు. అదే మాదిరిగా కొంత మంది మాట్లాడుతూ ట్యాంక్స్ బ్రీచ్ అయినందు వలన క్రింద వున్న అన్ని ట్యాంకులు బ్రీచ్ అవుతున్నాయని చెప్పారు. అనంతపురం, మహబూబ్‌నగర్ ఇక్కడ ట్యాంక్స్ అన్నీ ఫుల్ కావడం, లేకపోతే 60 లేదా 80 శాతం నీరు రావడం వలన ఏ మాత్రం అశ్రద్ధ చేసినా మొత్తం ట్యాంక్స్ అన్నీ మరల బ్రీచ్ అయ్యే అవకాశం వుంటుంది. అందుచేత దీనికి కూడా సజషన్స్ ఇచ్చాము. నిన్న వీడియో కాన్ఫరెన్స్‌లో చాలా క్లియర్‌గా చెప్పాను. పంచాయతీ రాజ్ కానీ, ఇరిగేషన్ కానీ, హెల్త్ కానీ, అగ్రికల్చర్ కానీ అదే మాదిరిగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కానీ ఇవన్నీ ఒక కంట్రోల్ రూమ్ పెట్టుకుని ఎప్పటికప్పుడు ఇక్కడినుంచి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వమని , ఏమి జరుగుతుందో వారి, వారి డిపార్ట్‌మెంట్స్‌లో మానిటరీ చేయమని చెప్పాము. ఆ విధంగా అన్ని డిపార్ట్‌మెంట్స్‌ను కూడా అప్రమత్తం చేశాము. ఒక వేళ ఎవ్వరయినా సరిగ్గా ఫంక్షన్ చేయకపోతే , ఏదయినా ప్రాబ్లమ్స్ వచ్చినప్పుడు అవన్నీ రివ్యూ చేయాలని అన్నాము. ఒక చెరువుతెగిపోతే అది మన నెగ్లిజెన్సీవలన తెగిపోయిందా, లేకపోతే ఎక్కువ నీరు ఒకేసారి వచ్చి తెగిపోయిందా, దానికి తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకున్నారా, లేదా ఇవన్నీ కూడా రివ్యూ చేయమన్నామని తెలియజేసుకుంటున్నాను. కొంత మంది సభ్యులు డబ్బులు రిలీజ్ చేయమని కోరారు. నేను వారినందరిని కోరేది ఇప్పుడు మనం ఇక్కడ గాకుండా మొదట చేయవలసినది టెంపరరీ రిలీఫ్ ఫండ్ నుంచి డబ్బు ఇవ్వాలి. సాయంత్రం లోపల డబ్బులు ఏర్పాటు చేస్తాము. ఎక్కడా బాధ లేదు. ఒవైసీగారు చెప్పినట్లుగా ఎక్కడయితే మున్సిపల్ కమిషనర్ వుంటారో వారికి కానీ, వరదలు ఇవన్నీ చూసే అధికార యంత్రాంగం వున్నారో వారికి ఈ విషయంలో ఫుల్‌గా పవర్స్ ఇస్తున్నాము. మనుష్యులను పెట్టుకోవాలన్నా, ఫుడ్ అరేంజ్ చేయాలన్నా, క్యాంపులు పెట్టాలన్నా, రైస్ డిస్ట్రిబ్యూట్ చేయాలన్నా టి.ఆర్ .20ఉన్నది. దాని క్రింద ఇమ్మీడియట్‌గా డ్రా చేయవచ్చు. దానికి సమస్యే లేదు. అధికారులకు పూర్తి పవర్స్ ఇచ్చాము. వారే అన్ని నిర్ణయాలు తీసుకోవచ్చని చెప్పాము. మీటింగు పెట్టమని నన్ను కోరారు.

పెన్నానది, ప్రకాశం బ్యారేజి మొదలైన నదులు చాలా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. హైదరాబాదు పరిసర ప్రాంతాల పరిస్థితిని పర్యవేక్షించడానికి స్థానికంగా ఉండే ఇద్దరు మంత్రులను, డా.కోడెల శివప్రసాద్‌గారిని, టి.సీతారామ్‌గారిని ఇక్కడే ఉండాలని అంటున్నాము. ఆవిధంగా నలుగురు డివైడ్ చేసుకొని హైదరాబాదు అంతా తిరుగుతారు. అవసరమైతే ఇంకా ఒకరిద్దరు మంత్రులను పంపడానికి ఎలాంటి సమస్య లేదని తెలియచేసుకుంటున్నాను. డూప్లికేషన్ లేకుండా ఎక్కడికక్కడ ఎమ్.ఎల్.ఎలతో కూర్చుని ఏమేమి చేయాలో చెబితే అన్ని చర్యలు తీసుకుంటమని తెలియచేసుకుంటున్నాను. అదే మాదిరిగా

లక్ష్మణ్‌గారు మాట్లాడుతూ  చనిపోయిన వారు 12 మంది కంటే ఎక్కువ ఉన్నారని అన్నారు.  మొదట వచ్చిన సమాచారం చెప్పాను తప్ప , మనుషులు చనిపోకముందే నేను కన్‌ఫర్మ్ చేయడం లేదు.  మిస్ అయిన వాళ్లను కొంతమందిని కనిపెట్టాము. కన్‌ఫర్మ్ కాని వారిని నాట్ కన్‌ఫర్మ్ అని ఫిగర్స్ ఇచ్చామని తెలియచేసుకుంటున్నాను.  ముఖ్యంగా ఈ రోజు తాత్కాలికంగా ఏమేమి చేయాలో అవి చేయడం చాలా అవసరం .   ఎందుకంటే సమయం కూడా చూసుకోవలసిన అవసరం కూడా ఉంది. అందుకని ఉదయమే నేను బయలుదేరాలని అనుకున్నాను.  మంత్రులందరూ ఫీల్డ్‌కు పోవలసిన అవసరం ఉన్నది.  సిటీలో ఉన్న ఎమ్.ఎల్.ఎ.లు కూడా ఫీల్డ్‌కు పోవలసిన అవసరం ఉన్నది.  డి.ఎస్.సి. పోస్ట్‌పోన్ చేయమని కొంతమంది సభ్యులు మాట్లాడారు. వరదలు ఎక్కువగా వచ్చినచోట కూడా డిఎస్‌సి అటెండెన్సు చాలా ఎక్కువగా ఉన్నది.  అంటే విద్యార్థులు చాలా జాగ్రత్తగా ముందుగానే వెళ్లిపోగలిగారు.  లాంగ్వేజ్ పండిట్ గ్రూప్-2 ఎగ్జామ్‌కు కృష్ణాలో 82 శాతం, గుంటూరులో 86 శాతం, ప్రకాశంలో 88శాతం , నెల్లూరులో 92.61శాతం, కర్నూలులో 64శాతం, నల్గొండలో 85 శాతం అటెండ్ అయ్యారు.  ఎస్.జి.టి. పరీక్షకు కృష్ణాలో 82.27 శాతం, గుంటూరులో 86.34 శాతం, ప్రకాశంలో 81.61 శాతం, కర్నూలులో 74.63 శాతం, శ్రీకాకుళంలో వరదలు లేకపోయినా 72.32శాతం,  విజయనగరంలో 65.60 శాతం అటెండ్ అయ్యారు.  కాబట్టి ఇవన్నీ ఎనలైజ్ చేస్తున్నాము.  ఇప్పటికే ఇన్‌స్టిట్యూషన్సు అన్నీ ప్రారంభం అయ్యాయి కాబట్టి మరల పరీక్షలు పోస్ట్‌పోన్ చేస్తే  టీచర్స్ కొరత ఏర్పడి, చాలా ఇబ్బంది పడవలసి వస్తుంది.  కాని అది కూడా పరిశీలిస్తాము. మరల ఎగ్జామ్ పెట్టాలంటే కాలయాపన అవుతుంది.  ఇవన్నీ ఎగ్జామిన్ చేస్తున్నామని తెలియచేసుకుంటున్నాను.  స్థూలంగా ఈ పరిస్థితులు న్నాయి కాబట్టి అందరం ఫీల్డ్‌లోకి వెళ్లి చూసుకొని మరల ఇక్కడకు వద్దాము.  సాయంత్రం రెవ్యూ చేసుకొని డబ్బు రిలీజ్ చేస్తాము.  తమరు అనుమతి  ఇస్తే శనివారం కాని, సోమవారం కాని సమావేశం అవుదాము.  అప్పుడు ఏ విధంగా చేశామో, ఇంకా ఏమి చేయాలో మాట్లాడుకుని చేద్దాము.

## సంతాప ప్రతిపాదన

## భారీ వర్షాలు, వరదల వల్ల రాష్ట్రంలో మరణించిన వారి మృతి పట్ల

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః- అదే మాదిరిగా ఒక కండోలెన్సు మోషన్‌కూడా మూవ్ చేయాలి.   ఎంతమంది చనిపోయారనేది మనం డిసైడ్ చేయలేకపోయాము.  ఇది ఇంకా పెరిగే అవకాశం ఉన్నది.  అందుకని నేను సంతాప తీర్మానాన్ని ప్రవేశ పెడుతున్నాను.

"This House expresses its deep sense of sympathy to the members of the bereaved  families who lost their lives due to heavy rains and floods in different parts of the State.  This House conveys its deep felt sympathies and condolences to the bereaved families."

చనిపోయిన ప్రతి ఒక్కరికి లక్షరూపాయలు ఇవ్వమని అన్నాము.  ఇమ్మీడియట్‌గా ఇస్తున్నాము.  మిగిలిన నార్మ్స్ ప్రకారం ఏమేమి చేయాలో చేస్తున్నాము.  మరొకసారి హౌస్‌లో వుండే  సభ్యులందరికి మనవిచేస్తున్నాను.  ఏ, ఏ జిల్లాలు బాగా

దెబ్బతిన్నాయో ఆ జిల్లాలకు ఇమీడియట్‌గా పోయి , అక్కడ వుండే వ్యక్తులను పరామర్శించి , రిలీఫ్ ఫ్యాక్టర్స్ ఏమేమి జరుగుతున్నాయో , ఇంకా కావలసినవి ఏమిటో తెలుసుకోవాలని కోరుతున్నాను. అక్కడ అడ్మినిస్ట్రేషన్ వుంటుంది. అక్కడికక్కడే సభ్యులు చెబితే వారుచూస్తారు. అక్కడ ఏమయినా సమస్యలు వుంటే మరల సభ సమావేశం అయిన తరువాత చర్చించుకుందాము. ఆ విధంగా రాష్ట్రం మొత్తం ఎక్కడయితే ఈ వరదల వలన ఇబ్బందులు వచ్చాయో వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలో ఆ విధంగా ఎదుర్కోవడానికి ప్రభుత్వం సమాయత్తం అవుతున్నది. అధికార యంత్రాంగాన్నంతా అప్రమత్తం చేశాము. ఇంకా ఎక్కడైనా చిన్న లోపాలుంటే, వాటిని కూడా సరిచేసుకొని అందరిని ఆదుకుంటామని తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటూ, ఆ విధంగా సహకరించవలసినదిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER: Now the question is:

"This House expresses its deep sense of sympathy to the members of the bereaved families who lost their lives due to heavy rains and floods in different parts of the State. This House conveys its deep felt sympathies and condolences to the bereaved families."

The motion was adopted *nem con* all Members standing.

ఉ.9.30

MADAM SPEAKER: All the starred questions posted for the day and notices given under Rule 304 for the day are postponed.

The Papers included in the Agenda are deemed to have been laid.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము 1)

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

A copy of the 37th Annual Report and Accounts of A.P.Mineral Development Corporation Limited for the year ended 31st March, 1998, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

## 2000 – 2001 సం . నకు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, with your permission, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs. 348,61,04,000/- under Demand No. V - Revenue and District Administration.

"That the Government be granted a sum not exceeding Rs. 51,85,18,000/- under Demand No. VI - Stamps and Registration.

"That the Government be granted a sum not exceeding Rs. 420,76,68,000/- under Demand No. XXIX - Relief on Account of Natural Calamities."

SRI Y.RAMAKRISHNUDU: Madam Speaker, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 82,43,83,000/- under Demand No. XLVI - Surveys and Statistics."

SMT. J.LAKSHMI PADMAVATHI: Madam Speaker, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 186,33,40,000/- under Demand No. VIII - Commercial Taxes Administration. "

SRI T. NAGESHWARA RAO: Madam Speaker, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 102,24,71,000/- under Demand No. VII - Excise Administration."

SRI D.SIVA RAMA RAJU: Madam Speaker, with your permission, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 16,05,77,000/- under Demand No. XXX - Administration of Religious Endowments."

MADAM SPEAKER: Demands moved.

Cut motions from 1 to 27 are deemed to have been moved.

## ప్రకటన

### కార్యక్రమముల సలహా సమితి నిర్ణయం గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the Business Advisory Committee met in my chambers and decided to adjourn the House to-day after the discussions. It was also decided that there will be no sitting tomorrow i.e. on Friday, the 25th August, 2000.

MADAM SPEAKER: Now I adjourn the House to meet again at 8.30 a.m. on Saturday, the 26th August, 2000.

(The House then adjourned at 9.37 a.m. to meet again at 8.30 a.m. on Saturday, the 26th August, 2000.)